# AIIMS Bibinagar "Conducted Awareness for Doctors on the Health of Transgender"



## హిజ్రాల ఆరోగ్యంపై వైద్యులకు అవగాహన ఉండాలి

- ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా

**బీబీనగర్, ముద్ర:** సమాజంలో హిజ్రాలకు సముచితమైన వైద్య సంరక్షణను అందించేలా చూసుకోవడం, లింగమార్పిడి వ్యక్తుల అవసరాలు, హక్కుల గురించి ఆరోగ్య సంరక్షణ నిపుణులకు, ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేలా బీబీనగర్ లోని అఖిల భారతీయ వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్)లో మంగళవారం ఒక సదస్సు నిర్వహించారు. అసోసియేషన్ ఆఫ్ ట్రాన్స్ జెండర్ హెల్త్ ఇన్ ఇండియా (ఎటిహెచ్ఐ) సహకారంతో ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా, అకడమిక్ డీన్ డాక్టర్ రాహుల్ నారంగ్ మార్గదర్శకంలో "జెండర్ అఫిర్మేటివ్ కేర్ సెన్సిటైజేషన్ వర్క్‌షాప్" జరిగింది. ఈ వర్క్ షాప్ లో ట్రాన్స్ జెండర్ల ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన అపోహలు, అడ్డంకులు, వారి మానసిక ఆరోగ్యం, చట్టాలు తదితర అంశాలపై చర్చ జరిగింది. ఎయిమ్స్ లోని కమ్యూనిటీ మెడిసిన్ అండ్ ఫ్యామిలీ మెడిసిన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వర్క్ షాప్‌లో ప్రత్యక్షంగా వివిధ నేపథ్యాలకు చెందిన 40 మంది, పరోక్షంగా ఆన్ లైన్ ద్వారా మరో 30 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన ఇంటరాక్టివ్ సెషన్ లో జరిగిన చర్చలో వర్క్ షాప్ లో పాల్గొన్న వారి ప్రశ్నలకు రిసోర్స్ పర్సన్ లు సమాధాలు ఇచ్చారు. తేయా, అడ్వకేట్ ఆర్.కన్మణి, డాక్టర్ ఎల్ రామకృష్ణన్, రిటైర్డ్ ఎయిర్ సీఎండీ డాక్టర్ సంజయ్ శర్మ, డాక్టర్ రాబర్ట్ డేవిస్, డాక్టర్ మైకోల్ రోత్‌మన్, డాక్టర్ నితిన్ ఘాగ్, డాక్టర్ కిరణ్ నాయక్ తో పాటు ఎం ముకుంద మాల తదితరులు ఈ వర్క్ షాప్ లో పాల్గొన్నారు. లింగమార్పిడి వ్యక్తుల ఆరోగ్య సంరక్షణకు సంబంధించి వైద్యుల పరంగా తీసుకోవాల్సిన చర్యలను ఈ వర్క్ షాప్ లో ప్రధానంగా చర్చించారు. ఆ కేటగిరీ వ్యక్తులకు ఆరోగ్య సంరక్షణ విషయంలో సాంస్కృతిక పరమైన అడ్డంకులు, వారికి ఆరోగ్య సంరక్షణ విషయంలో రక్షణ కల్పించే చట్టాలపై కూడా చర్చించారు. ఎయిమ్స్ వైద్యాధికారులు అభిషేక్ అరోరా, డాక్టర్ శ్యామల అయ్యర్ తదితరులు కూడా ఈ వర్క్ షాప్‌లో పాల్గొన్నారు.

ముద్ర
Wed, 19 February 2025
epaper.mudranews.in/c/76836286

epaper.eenadu.net

# హిజ్రాల ఆరోగ్య సంరక్షణపై అవగాహన అవసరం

బీబీనగర్, న్యూస్‌టుడే: హిజ్రాల ఆరోగ్య సంరక్షణపై వైద్యులకు అవ
హన అవసరమని బీబీనగర్ ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా తెలి
రు. అసోసియేషన్ ఆఫ్ ట్రాన్స్‌జెండర్ హెల్త్ ఇన్ ఇండియా(ఏటీ
చ్ఐ) బీబీనగర్ ఎయిమ్స్‌లోని కమ్యూనిటీ అండ్ ఫ్యామిలీ మెడిసిన్
భాగం సంయుక్తంగా మంగళవారం బీబీనగర్‌లోని ఆసుపత్రిలో 'జెండర్
ఫిర్మేటివ్ కేర్ సెన్సిటైజేషన్ అనే అంశంపై కార్యశాల నిర్వహించారు.
మాజంలో హిజ్రాలకు సముచితమైన వైద్య సంరక్షణ అందించేలా
ాసుకోవడం, లింగమార్పిడి వ్యక్తుల అవసరాలు, హక్కుల గురించి
రోగ్య సంరక్షణ నిపుణులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ ఒక్క
జు కార్యశాలలో ప్రత్యక్షంగా వివిధ నేపథ్యాలకు చెందిన 40 మంది,
రోక్షంగా(ఆన్‌లైన్ ద్వారా) 30 మంది పాల్గొన్నారు.

Date : 19/02/2025 EditionName :
TELANGANA( YADADRI BHUVANAGIRI )
PageNo :